జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 11 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి వాసంశెట్టి



**భద్రాచలం, ఆగస్టు 10, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని ఏపీకి చెందిన లేబర్ ఫ్యాక్టరీస్, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం వద్ద పూజలు చేసిన ఆయన గర్భగుడిలో స్వామి వారికి పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన అభయాంజనేయస్వామి, లక్ష్మీతాయారు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు,తెలుగు యువత రాష్ట్ర నాయకులు వల్లభనేని చందు,భద్రాచలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు ,శ్రీకాంత్ ,రవితేజ లు పాల్గొన్నారు.



# 'ఏకో'దంతుడు

- పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలే ముద్దు
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో ప్రకృతికి చేటు
- రసాయనాలు, రంగులతో జీవ వైవిధ్యానికి విఘాతం
- అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలు

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

వినాయక చవితి.. హిందువుల తొలిపూజ. చిన్నారుల నుంచి పెద్దల వరకూ సందడిగా చేసుకునే పండుగ. ఈ నెల 27నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఏకదంతుడు బహురూపాల్లో కొలువుదీరనున్నాడు. భక్తిగా పూజించే వినాయక విగ్రహాల విషయంలో పర్యావరణవేత్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలను పెట్టాలని సూచిస్తున్నారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు వినాయక విగ్రహాలు వద్దు.. పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలు ముద్దు' అంటూ ప్రచారం చేస్తున్నారు.

2 లో..



## పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

- మారుమూలపల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కెసిఓఏ క్లబ్బులో కేర్ ఆస్పత్రుల వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఆగస్ట్ 10, (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను

మిగతా 2 లో...



## మనీషా రాహుల్ కళా నైపుణ్యం

### ట్రైబల్ మ్యూజియం చిత్రానికి అద్భుత రూపం

**భద్రాచలం, ఆగస్టు 10, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ తన కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. భౌతికంగా అద్భుతమైన సృష్టిగా నిలిచిన ట్రైబల్ మ్యూజియం భవనాన్ని ఆమె చిత్ర రూపంలో మలచారు. ఈ అద్భుతమైన పెయింటింగ్ సహజత్వాన్ని

మిగతా 2 లో...



## దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభ విజయవంతం

### మంద కృష్ణ మాదిగ

- వృద్ధులు వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పెట్టకపోతే ఉద్యమం తప్పదు
- వేలాదిగా తరలివచ్చిన వికలాంగులు వృద్ధులు దివ్యాంగులు

**పినపాక, ఆగష్టు 10(ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదని, ప్రతిపక్ష నాయకుడికి అసెంబ్లీకి వచ్చి అధికార పార్టీని అడిగే తీరిక లేదని ఇద్దరూ పేదలను దోచుకునే వారిని

మిగతా 2 లో...

## పేదవర్గాలను ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి... )

సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జీఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మనీషా రాహుల్ కళా నైపుణ్యం



(మొదటి పేజీ తరువాయి... )

ప్రతిబింబిస్తూ, ఆమెలోని ప్రతిభను ప్రత్యేకంగా నిరూపిస్తుంది.

### మనీషా రాహుల్ బహుముఖ ప్రజ్ఞ

వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయురాలైన మనీషా రాహుల్, కవితలు, కథలు రాయడంలోనూ, చదవడంలోనూ ఆసక్తి చూపిస్తారు. ఆమె పెయింటింగ్ కళలోనూ సిద్ధహస్తురాలు. పండుగ రోజుల్లో మహిళలతో కలిసి సరదాగా గడుపుతూ సంతోషాన్ని పంచుతారు. అనాథ చిన్నారుల పట్ల ఆమెకు ఎంతో ప్రేమ. భద్రాచలంలోని చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులను తరచూ కలుస్తూ, వారికి తినుబండారాలు, భోజన సౌకర్యం అందిస్తూ ఉంటారు. భర్త ఐటీడీఏ పీవో రాహుల్ మాదిరిగానే గిరిజనుల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తూ, మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న మనీషా రాహుల్ ను అభినందించాలి.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయాధికారి అరుణ్ బాబు



**ములకలపల్లి, ఆగస్టు 10, ప్రజాజ్యోతి:** జూన్ 5, 2025 వరకు కొత్త పట్టాదారు పాసుబుక్ వచ్చి, ఆధార్ ప్రకారం 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అరుణ్ బాబు

ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. నామినేషన్/ దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని యొక్క ఆధార్ కార్డు పట్టాదార్ పాసు పుస్తకం నకళ్ళను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించి రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13, 2025 చివరి తేదీ అని, 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్య పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమా కి అర్హులని తెలిపారు. రైతు భీమాలో నామినీ నీ మార్చుటానికి ఈ నెల 12 వ తేదీ లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని అన్నారు. ఇంత వరకు రైతు బీమా చేయించని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# 'ఎకో'దంతుడు



**వినాయక చవితి.. హిందువుల తొలిపూజ. చిన్నారుల నుంచి పెద్దల వరకూ సందడిగా చేసుకునే పండుగ. ఈ నెల 27నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఏకదంతుడు బహురూపాల్లో కొలువుదీరనున్నాడు. భక్తిగా పూజించే వినాయక విగ్రహాల విషయంలో పర్యావరణవేత్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలను పెట్టాలని సూచిస్తున్నారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు వినాయక విగ్రహాలు వద్దు.. పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలు ముద్దు' అంటూ ప్రచారం చేస్తున్నారు. రంగుల విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇనుము, సింథటిక్ రంగులతో పాదరసం, క్రోమియం, సీసం, లెడ్ ఆర్సానిక్ తదితర విషపూరిత రసాయనాలను వాడుతున్నారు. వీటితో పర్యావరణానికి, జీవరాశులకు ప్రమాదం ఏర్పడుతుంది.**

**భద్రాచలం ,ఆగష్టు 10,ప్రజాజ్యోతి :** మట్టి గణపతులను ప్రతిష్ఠిస్తే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం. వీటిలో కెమికల్స్ ఆర్టిఫిషియల్ రంగులు వాడకుండా మట్టితో తయారు చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. మట్టి గణపతులను సైతం వివిధ రూపాల్లో పెద్ద సైజ్లో కూడా తయారు చేసి విక్రయిస్తున్నారు. మట్టి గణపతుల తయారీలో ఎక్కువ ఫ్రెండ్లీ కలర్స్ వాడతారు. ఆకులు. పువ్వుల వల్ల ఈ రంగులు తయారవుతాయి. వీటి వల్ల ప్రమాదం ఏమి ఉండదు. చెరువు మట్టితో గణపతులను తయారు చేస్తున్నారు. మట్టి గణపతుల్లో సాధారణ స్థాయి నుంచి డెకోరేషన్ వినాయకులను కూడా విక్రయిస్తున్నారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించి గోదావరి , చెరువులో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్య నివారణను అరికట్టడమే కాకుండా చెరువుల్లో పూడికతీసిన మట్టి పంటలకు ఎరువులుగా వినియోగించే అవకాశం ఉంటుంది. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని,లయన్స్ క్లబ్ ,రోటరీ క్లబ్ , పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు అవగాహన కల్పిస్తున్నారు.

### ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో ప్రమాదం

వినాయకులను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదు. మట్టిలో కలవదు. నిప్పుకూ దహనం కాదు. దీనిలో ముడిపదార్థం జిప్సం. చెరువుల్లో, ఇతర నీటి వనరుల్లో ఈ విగ్రహాలను వేస్తాం. వాటి తయారీలో వాడే హానికారక రసాయనాలతో డయేరియా, చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉంది. తగరంతో చర్మ వ్యాధులు వస్తాయి. చర్మం రంగు మారుతుంది. స్కిన్ క్యాన్సర్కు ఆస్కారం ఉంది. ఆర్సానిక్ వల్ల తల వెంట్రుకలు ఊడతాయి. సీసం వల్ల కడుపునొప్పి వస్తుంది. శరీర పటుత్వం తగ్గుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసిన నీటిని వినియోగిస్తే వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంది. జల చరాలు, పశువులకూ ఆ నీటితో ముప్పే. అందుకే రసాయనాలతో చేసిన విగ్రహా లను తగ్గించాలంటున్నారు. రసాయనాల నీటిని పొలాలకు మళ్లిస్తే భూసారం తగ్గి భూమి సహజ స్వరూపాన్ని కోల్పోతుంది. మితిమీరిన శబ్దం, వాయు, పర్యావరణ కాలుష్యం వల్ల భవిష్యత్ తరాలకు మాత్రమే కాదు ప్రస్తుత మానవ జాతికి మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

### మట్టి విగ్రహాలు అన్నింటికీ మేలు

**---పిన్నింటి కమల కుమారి ,ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం**



మట్టి ప్రతిమలతో ఎలాంటి హానీ ఉండదు. ఇందులో సందేహానికి ఆస్కారం లేదు. ఖర్చు తక్కువే అవుతుంది. నీటిలో నిమజ్జనం తరువాత ప్రతిమలు కరిగిపోతాయి.ప్రతి ఏటా లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం ద్వారా ఉచిత మట్టి విగ్రహాలను పంపిణి చేస్తాం

### ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తో మానవ జాతికి మనుగడ కు ప్రమాదం

**---పామరాజు తిరుమలరావు ,పర్యావరణ ప్రేమికులు**



ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తో మానవ జాతికి మనుగడ కు ప్రమాదం సంభవిస్తుంది , మట్టి విగ్రహాలతో నీటి కాలుష్యం ఉండదు.మట్టి విగ్రహాలకు వాడే కర్రలు, వరిగడ్డి, మట్టి ఇవన్నీ నీటిలో కరుగుతాయి.ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలను పూజించండి

## దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి... )

అధికార, ప్రతిపక్షాలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన భారీ దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అసమర్థ ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అని మండిపడ్డారు. ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా దివ్యాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్ పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. చేయూత పింఛన్ దారులకు ఇచ్చే పింఛన్ వెంటనే పెంచి ఇవ్వాలని లేదంటే సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఏపీలోనూ సీఎం చంద్రబాబు తీవ్ర వైకల్యం గల దివ్యాంగులకు నెలకు రూ.15 వేలు ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే నేడు తెలంగాణలో వృద్ధులకు అమలవుతున్న 2000, దివ్యాంగులకు 4000 పెన్సన్ అన్నారు. దివ్యాంగులు, చేయూత పింఛన్ దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. పెన్షన్లే జీవనాధారంగా బతుకుతున్న దివ్యాంగులు, కిడ్నీ బాధితులు, కండరాల క్షీణత




గలవారు తదితర అత్యంత పేదలకు చెందాల్సిన నిధులను వందల ఎకరాలున్న భూస్వాములకు రైతు భరోసాగా ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి సైతం పెద్దలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ఇక ముందు మోసపోవద్దన్న ఆలోచనతో దివ్యాంగుల గర్జన సభను ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కండరాల క్షీణత గలవారికి రూ.15వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణత గలవారికి ఏపీలో ఎలాంటి ముందస్తు హామీలు ఇవ్వకపోయినా తమ విన్నపంతో సీఎం చంద్రబాబు రూ.15వేలుదివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేలు ఇస్తున్నారన్నారు. కండరాల క్షీణత గలవారికి ఏపీలో ఎలాంటి ముందస్తు హామీలు ఇవ్వకపోయినా తమ విన్నపంతో సీఎం చంద్రబాబు రూ.15వేలు ఇస్తున్నారని, దాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. లక్షలాదిమంది హైదరాబాదులో జరిగే ఈ సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లే పోగు వెంకటేశ్వర్లు, తిరుపతి సోంపల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, వేలాదిమంది ప్రజలు, దివ్యాంగులు, వృద్ధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఈ ఏడు ఎదురు చూపేనా

- అడపాదడపా వర్షాలు
- ఎండుతున్న పంటలు
- ఆకాశం వైపు అన్నదాతల ఎదురుచూపు





**గుండాల. ప్రజా జ్యోతి. 9.** వర్షాలు అడపాదడపగా వస్తూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో పంటలు ఎర్రబడి పోతున్నాయి మండలంలో ఎక్కువ శాతం వర్షాధారంపైనే పంటలు పండించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది బోర్లు చెక్ డ్యాములు ఎక్కువగా లేకపోవడం వర్షం పైనే భారం వేసి విత్తనాలు విత్తుతారు ఈసారి వర్షాలు అడుఫా పడడంతో పంటలు ఎర్రబడి నేల చూపు చూస్తున్నాయి మండల వ్యాప్తంగా 40 వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తగా నాలుగువేలు ఎకరాలు పత్తి సాగు చేస్తున్నారు మరో నాలుగు వేల ఎకరాలకు పైగా మిట్ట పంటలు సాగుచేస్తూ విత్తనాలు విత్తి మొలకెత్తి వివిధ దశలో ఉన్న పంటలకు సరైన కాలంలో సరైన సమయంలో సరైన వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు చూస్తూ ఉండి పోతున్నారు కొన్ని గ్రామాలలో ఇసుక నేలలు కావడంతో వర్షం వచ్చిన రెండు రోజుల్లోనే ఎండ తీవ్రతకు పంటలు ఎర్రబడి నేలచూపు చూస్తున్నాయి ఎండల తీవ్రత వల్ల వర్షాలు తక్కువ కురియడంతో పంటలు కూడా ఎదుగుదల లేక ఉన్న కొంతమేర పంట ఎర్రబడి పోతున్నాయని రైతులు వాపోతున్నారు ఆగస్టు నెలలో వర్షాలు అధికంగా కురుస్తాయని ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ పెరిగిందని చెప్పవచ్చు ఆగస్టు నెలలో పది రోజులు గడిచిన వర్షాలు అక్కడక్కడ అంతంత మాత్రంగానే కురియడంతో వర్షాలు లేని దగ్గర పంటలు ఎండిపోయే దశలోఉన్నాయని రైతులు లబోదివో మంటూ ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**బూర్గంపహాడ్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. తొలుత మండల పరిధిలోని సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు కుమార్తె అఖిల ఇటీవల అకాలమరణం చెందడంతో వీరాంజనేయులు కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన కర్నాటి పవన్కుమార్ను పాయం పరామర్శించారు. పవన్ కాలుకు సర్జరీ జరగడంతో విషయం తెలుసుకున్న ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఎర్రగొర్ల శ్రీనివాసరావు, నంద్యాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్ నాయక్ కు సన్మానం



**ఇల్లందు, ఆగస్టు 10, ప్రజాజ్యోతి:** అమ్మవారి శ్రావణమాస బోనాల సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ హాజరు కాగా బిఆర్ఎస్ నాయకులు, సత్యనారాయణపురం గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో అమ్మవారికి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా పూజలు చేశారు. అమ్మవారికి పూజలు చేసిన సంజీవ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎస్ కె. నబి, టేకులపల్లి పార్టీ ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, నాయకులు లలిత్ పాసి, మూలగుండ్ల ఉపేందర్, పరికపల్లి రవి, చిన్నారి, ఇమ్రాన్, డాక్టర్ రఫీ, డాక్టర్ పాషా, రఘు వీరారెడ్డి, గోపి, పికే. శ్రీను, సైదులు, మదర్ బి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ను డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

**టేకులపల్లి,ఆగష్టు10,ప్రజాజ్యోతి :** టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఇల్లందు డిఎస్పి నునావత్ చంద్రభాను ఆకస్మికంగా ఆదివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. వివిధ కేసుల్లోస్వాధీనం చేసుకున్న,ప్రమాదాల కారణంగా స్టేషన్ కు తరలించిన వాహనాలను పరిశీలించి వాటి వివరాలు ఎస్సై ఎ.రాజేందర్ ను అడిగి తెలుసుకున్నారు. రోజువారి కేసులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులను తక్షణమే స్వీకరించి కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తదితర నిషేధిత పదార్థాల వల్ల కలిగే నష్టాలపై గ్రామాల్లో ,విద్యాలయాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. యువతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంచాలని ఎస్సైకి సూచించారు. స్టేషన్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత పచ్చదనం విరిసేలా కృషి చేయాలని సూచించారు. ఎస్సై రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పల్లెల్లో శ్రావణ బోనాలు కార్యక్రమం



**పినపాక, ఆగష్టు 10(ప్రజాజ్యోతి ) :** శ్రావణమాసం సందర్భంగా పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆదివారం ఉదయం నుండిగ్రామాల్లో అమ్మవార్ల బోనాలతో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలు తమ ఇళ్లకు మామిడి తోరణాలను కట్టుకొని అలంకరించుకున్నారు.మహిళలు ఉదయాన్నే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక నైవైద్యాన్ని తయారుచేసుకున్నారు. ముందుగా గ్రామాల్లోని బొడ్రాయికి నీళ్లు పోసి పూజలు చేశారు. తరువాత ఆ బోనాలను తలలపై పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామ పొలమేరలు, ఆలయాల్లోని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## పత్తి చేనుకు పురుగుమందు పిచకారి ఒకరి మృతి మరొకరి పరిస్థితి విషమం



**గుండాల. ప్రజా జ్యోతి. 10.** పత్తి చేనుకు పురుగుల మందు పిచికారి చేస్తుండగా ఒకరి పరిస్థితి విషమించగా మరొకరు మృతి చెందిన ఘటన కాచనాపల్లిలో చోటుచేసుకుంది ఆళ్లపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కాచేనపల్లి గ్రామానికి చెందిన ఓర్పు మహేష్ అనే రైతు చేనులో పురుగు మందులు పిసికార్ చేసేందుకు సంపంగి సిద్దు ను తీసుకొని మహేష్ ఇద్దరు కలిసి చేనులో శుక్రవారం పిసికారి చేశారు శనివారం ఇద్దరికీ అస్వస్థకు అయినట్లు తెలుసుకొని స్థానిక ఆర్ఎంపీ దగ్గర ప్రాథమిక చికిత్స చేయించుకొని ఇల్లందు వెళ్ళగా పరిస్థితి విషమించిందని చెప్పడంతో ఖమ్మం తరలించారు వాంతులు ఎక్కువగా కావడంతో ఖమ్మంలో ప్రైవేటు వైద్యశాలలో శిక్ష అందించారు పరిస్థితి విషమించడంతో ఖమ్మం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు సిద్దు మరణించినట్లుగా గుర్తించి కుటుంబీకులకు తెలిపారు. ఓటు మహేష్ అనే రైతు ఖమ్మం లో ఓ ప్రైవేట్ దవాఖానలో శిక్ష తీసుకుంటున్నాడు పరిస్థితి విషమంగానే ఉందని తెలిపారు కాగా సిద్దు తండ్రి వెంకన్న తన కొడుకు పిచకానికి ముందు మాస్క్ తదితర ఏర్పాట్లు చేసుకోలేక మృతి చెందాడు ఇల్లందులో ఆర్ఎంపి వైద్యుడు శిక్ష సరిగా చేయలేక మరణించాడు అని అనుమానం వ్యక్తం చేస్తూ ఉన్నాడు అల్లపల్లి ఎస్సై సోమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బోనాల పండుగ





**గుండాల. ప్రజా జ్యోతి 10.** గుండాల మండల కేంద్రంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు ఆదివారం గుండాల మండల కేంద్రంలోని అన్ని వర్గాల మహిళలు బోనాలతో సందడి నిర్వహించారు దప్పువాద్యాలతో బోనాలు ఎత్తుకొని బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టిన అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద బోనాలు సమర్పించారు ఒకేరోజు మండల కేంద్రంలోని అన్ని వర్గాల మహిళలు అధిక సంఖ్యలో బయలుదేరడంతో వీధులన్నీ సందడిగా మారాయి.

## ఘనంగా శ్రావణమాసం బోనాలు





**జూలూరుపాడు, ఆగష్టు10(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల వ్యాప్తంగా జూలూరుపాడు. న్యూ కాలనీ అనంతరం బేతాళపాడు పరిసర ప్రాంతాల్లో ఆదివారం అమ్మవారి కీ బోనాలుసమర్పించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా భక్తులు పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, పిల్ల,పాపల తోముత్యాలమ్మ గుడి వద్దకు డబ్బు వాయిద్యాలతో బయలుదేరి మొక్కులు చెల్లించుకున్నారు.

## మీసేవ మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ మీసేవ సమాఖ్య




**అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 10, ప్రజా జ్యోతి :**అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అబ్బుగూడెం గ్రామానికి చెందిన, ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మీసేవ నిర్వాహకుడు కాక వెంకట రమణ కుటుంబానికి తెలంగాణ మీసేవ సమాఖ్య ఆర్థిక సహాయం అందించింది. రాష్ట్ర సంఘం ద్వారా వివిధ జిల్లాల నుండి సేకరించిన యాభై వేల రూపాయలతో పాటు, భద్రాద్రి జిల్లా మీసేవ నిర్వాహకుల నుండి సేకరించిన ఇరవై ఒక వేల ఐదు వందల రూపాయలు మొత్తం డెబ్బై ఒక వేల ఐదు వందల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు.జిల్లా అధ్యక్షుడు కుక్కడపు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ రామారావు, కోశాధికారి నునావత్ ప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, కాక వెంకట రమణ లాంటి మంచి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరం, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు.అదే విధం గా తెలంగాణ ప్రభుత్వం ద్వారా మీసేవ నిర్వాహకులకు అందించాల్సిన ఐదు లక్షల జీవిత భీమా, మరణించిన నిర్వాహకుడి కుటుంబానికి త్వరగా అందేలా, అలాగే మీసేవను వారి కుటుంబంలో వేరే వ్యక్తి పేరుతో కొనసాగించేలా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాక వెంకట రమణ కుటుంబ సభ్యులు, అబ్బుగూడెం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాస బోనాలు



**ఆళ్ళపల్లి. ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండలం పరిధిలో గల మర్కోడు పంచాయతీ కేంద్రం లో శ్రావణమాసం సందర్భంగా గ్రామ పెద్ద తాళ్లపల్లి వెం కన్న గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతీ కుటుంబం..ముత్యాలమ్మ. ఎల్ల మ్మ. దుర్గమ్మ. దేవతలను వారి వారి ఇష్ట దేవతలను.పూలు. పండ్లు. ఫలహారల తో పూజిస్తు సమృద్ధిగా వర్షాలు కురిపించి. పాడి పంటలు పండాలని అమ్మవా ర్ల ను వేడుకుంటు.ఘనంగా బోనాలునిర్వహించారు. ఆ బోనాలను తలలపై పె ట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామస్తులంతా బయలుదే రి. పొలమేరలు, ఆలయాల్లోని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## దుగినేపల్లిలో ఘనంగా బోనాల పండుగ



**పినపాక, ఆగష్టు 10 (ప్రజాజ్యోతి):**తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే ముత్యాలమ్మ బోనాలు దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం ముత్యాలమ్మ గుడి వద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. ముత్యాలమ్మ తల్లీ సల్లంగా చూడు తల్లి అంటూ రెడ్డిగూడెం గ్రామ ప్రజలు వేడుకున్నారు.తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే ముత్యాలమ్మ బోనాలు పండుగకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బం ధుమిత్రులతో గుడి పరిసర ప్రాంతం కిక్కిరిసింది.శ్రావణ శుక్రవారం, రెండో శనివారం,ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాలలో నివాసం ఉంటున్నవారు తమ స్వగ్రామంలో జరిగే వేడుకకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ముత్యాలమ్మ బోనాల జాతర జరిగే ప్రాంతానికి ఆదివారం రోజు భక్తులు తలారా స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారి ఆల యానికి భక్తులు చేరుకున్నారు. దేవాలయం పరిసరంలో ఏర్పాటు చేసిన ప్రదేశాలలో తాత్కాలికంగా పొయ్యి ఏర్పాటు చేసుకొని కొత్త కుండను పసుపు కుంకుమలతో అలంకరించి ఆ కుండలో కొత్త బియ్యం, పాలు, బెల్లం వేసి ప్రసాదాన్ని తయారు చేశారు. తర్వాత ఆ కుండపై మరో కుండలో దీపాన్ని ఉంచి కుండ చుట్టూ వేపాకులు కట్టి డప్పు గాళ్ళు ముందు నడుస్తుండగా మహిళలు ఆ కుండను తలమీద పెట్టుకొని అమ్మవారి దర్శనానికి వచ్చారు. దర్శనం తరువాత ఆ ప్రసాదాన్ని గ్రామస్తులంతా కలిసి స్వీకరించారు. మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో ముత్యాలమ్మ దేవాలయానికి తరలివచ్చారు. ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దీవెనతో పిల్లాపాపలతో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## ఆదివాసుల ఐక్యతకు నాంది ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ,ఆగష్టు 10,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివాసి గిరిజన గూడెంలలో , మండల గ్రామీణ ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజనులు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగ వాతావరణంల జరుపుకొని ఆదివాసుల ఐక్యతకు నాందిపలికేలా కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో పని చేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, ఆదివాసి పెద్దలకు ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు, గిరిజన యువతి యువకులకు, మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక శుభాభినందనలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించబడ్డ ఐటీడీఏ యూనిట్ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్లు, ఆదివాసి గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, తక్కువ సమయంలోనైనా వారికి అప్పగించిన పనిని చాలా బాధ్యతగా నిర్వహించారని, వేడుక నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారని అన్నారు. శనివారం నాడు మహనీయుల విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించిన దగ్గర నుండి ఆదివాసి భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ సంస్కృతిక బృందాలతో కన్నుల పండుగల నృత్యాలతో ఐకమత్యంగా కలిసి వచ్చి అతిథుల ప్రసంగాన్ని బాధ్యతగా వీక్షించి, వారిలోని ఉత్సాహాన్ని తెలపడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, అనధికారులకు, గిరిజన మహిళలకు, గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో ఆదివాసుల ఐక్యతను చాటుకుంటూ ముందుకు సాగాలని, మహనీయుల ఆశయాలను పోరాటాల స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన కోరారు.

## గిరిజన దర్బార్ కు సకాలంలో హాజరుకావాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ,ఆగష్టు 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయవచ్చని ఆయన పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకునేందుకు సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- రాఖీ సందర్భంగా వనవాసి విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు





**చర్ల, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి) :** చర్ల మండలంలో ఆదివారం రాఖీ పర్వదినం పురస్కరించుకొని చర్లలోని వనవాసీ కళ్యాణ పరిధిలో కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్న తుమ్మలపల్లి స్ఫూర్తి భోజన ఏర్పాట్లు చేసారు. వనవాసి పరిషత్ లోని విద్యార్థులు ఎంతో శ్రద్ధగా క్రమశిక్షణగా పట్టుదలతో విద్యనభ్యసిస్తున్న ఆదివాసీ విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పం తో ఈ కార్యక్రమం చేపట్టినట్లు స్ఫూర్తి వివరించారు విద్యార్థులు అందరు శ్రద్ధగా చదువుకున్నపుడే విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు . తనకు తమ్ము ళ్లు లాంటి చిన్నారులకు స్ఫూర్తినందించే ఉద్దేశంతో భోజన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మన మిద్దరం దేశానికి రక్ష అంటూ ఆమె "స్ఫూర్తి" ప్రదర్శించారు. చిన్న వయసులోనే సేవాగుణం ప్రదర్శించిన స్ఫూర్తిని నిలయ కమిటీ సభ్యులు అభినందించారు. కాగా చర్ల మండలం గోగుబాక గ్రామానికి చెందిన సాగి వెంకట జగన్నాదరాజు (నానిబాబు రాజు) విద్యార్థులకు రెండు వేలు రూపాయల విలువ చేసే యాపిల్స్, బత్తాయి, దానిమ్మ, అరటిపండ్లను అందచేసారు. వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత వియ్యంకులు, ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గుది వెంకట్రావు శ్రీవిద్య దంపతులు విద్యార్థులకు బొప్పాయి, అరటిపండ్లు, చాక్లెట్లను పంపిణీ చేసారు. దాతల సహకారంకు నిలయకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## సింగరేణి వైద్య శిబిరంలో నిర్వాహక లోపాలు : కార్మికుల ఆవేదన



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 10, ప్రజా జ్యోతి :**సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉన్నత స్థాయి ఉచిత వైద్య శిబిరానికి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు విశేషంగా హాజరై ఉత్సాహం చూపించారు. కార్డియాలజిస్ట్ 117, న్యూరాలజిస్ట్ 107, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ 67, యూరాలజిస్ట్ 54 పేషెంట్లను పరీక్షించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక వైద్యులు రాగా, స్థానిక సింగరేణి వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది కూడా సహకరించారు. అయితే, శిబిరంలో నిర్వాహక లోపాలు స్పష్టంగా కనిపించాయి. నిర్ణయించిన సమయానికి వైద్యులు రాకుండా, 11:20 గంటలకు మాత్రమే హాజరుకావడంతో అప్పటికే వేచి ఉన్న వందలాది కార్మికులు అసహనానికి గురయ్యారు. తాగునీటి సదుపాయం తగినంత లేకపోవడంతో పేషెంట్లు, అటెండర్లు నీటి కోసం ఇబ్బంది పడ్డారు. కొంతమంది వేడెక్కిన ఎండలో నీడ లేకుండా నిలబడాల్సి వచ్చింది. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది కొందరి ప్రవర్తన అసభ్యంగా ఉందని, విధి నిర్వహణలో అలసత్వం కనబరిచారని హాజరైన వారు ఆరోపించారు. అయినా, ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో పలు రకాల పరీక్షలు జరిపి, అనారోగ్య సమస్యలు గుర్తించిన వారికి తక్షణ చికిత్సా సూచనలు, అవసరమైన మందులు అందించారు. భవిష్యత్తులో ఇలాంటి శిబిరాల నిర్వహణలో వైద్యులు సమయపాలన పాటించడం, తాగునీరు, కూర్చునే సదుపాయం కల్పించడం, సెక్యూరిటీ ప్రవర్తనలో మార్పు, సమన్వయ వ్యవస్థ బలోపేతం చేయడం అత్యవసరమని కార్మికులు డిమాండ్ చేశారు.

## తుతా నాగమణి మృతికి నివాళులు



**దమ్మపేట, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ మలిదశ ఉద్య మంలో కీలక పాత్ర పోషించిన నాయకురాలు తుతా నాగమణి (వడ్లగూడెం) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున స్వగృహంలో కన్నుమూశారు. ఆమె మృతికి అశ్వరావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయ కులు సోయం వీరభద్రం, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరా వు కలిసి నివాళులు అర్పించారు. వడ్లగూడెం గ్రామంలోని నాగమణి నివాసంలో పూల మాలలు సమర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్. ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దమ్మపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మహిళలపట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

- శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర



**కొత్తగూడెం, ఆగస్టు 10, (ప్రజాజ్యోతి) :** మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటు న్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయంవరకు బోనాలతో మహిళలు భారి ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్దలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి 'సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం 'తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాలు పండుగ





**పాల్వంచ(రూరల్), ఆగష్టు 10, ప్రజా జ్యోతి :** పాల్వంచ మండల పరిధి పాండురంగాపురంలో ముత్యాలమ్మ తల్లీ బోనం ఎత్తినారు, ఈ సందర్భంగా పోతురాజు, గ్రామ దేవతల డిజే పాటలతో నృత్యం చేస్తూ ర్యాలీగ వెళ్లి గ్రామంలో మహిళలు బోనం మొక్కులు చెల్లించినారు, ఈ సందర్భంగా రమేష్‌రాథోడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం గ్రామ సఖ్యత, అందరూ బాగుండాలి అనే ఆలోచనలు, పల్లె పచ్చగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలు, భూక్య హుస్సేన్ నాయక్, ఇస్లావత్ దేవి, బానోతు లక్పాతి, జగదీష్‌కుమార్, ఇస్లావత్ బాలు, ఇస్లావత్ లాలు, సోడి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, బానోతు కుమార్, బానోత్ లక్ష్మణ్, అంగోత్ హుస్సేన్, గుగులోత్ కిషోర్, బానోత్ చందర్, బానోత్ కుమార్, భావ సింగ్, భూక్య మంగ్య నాయక్, హరి, బానోతు జబ్రులాల్, తదితరులు, గ్రామ యువకులు మహిళలు పెద్దమనుషులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్పెషలిస్ట్ క్యాంపుల్లో రోగుల ఇబ్బందులు నివారించాలి : ఏఐటీయూసీ



**కొత్తగూడెం (సింగరేణి), ఆగష్టు 10, (ప్రజా జ్యోతి) :** సింగరేణి ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడంతో, వారి నియామకం వరకు విసిటింగ్ స్పెషలిస్ట్ డాక్టర్లను రప్పించాలన్న ఏఐటీయూసీ విజ్ఞప్తికి యాజమాన్యం సానుకూలంగా స్పందించి అన్ని ఏరియాల్లో ఏర్పాట్లు చేసింది. అయితే, ఆదివారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో కార్డియాలజీ, న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో, యురాలజీ విభాగాలకు చెందిన డాక్టర్లు ఉదయం 8 గంటలకు రావాల్సి ఉండగా, మధ్యాహ్నం 12 గంటలకు మాత్రమే హాజరయ్యారు. దీంతో ఉదయాన్నే ఎల్లందు, మణుగూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 200 మంది రోగులు, వారి బంధువులు తిండి, తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాబోయే క్యాంపుల్లో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పరీక్షలకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నందున అల్పాహారం, భోజనం వంటి సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. అదే విధంగా, బయటి నుంచి వచ్చే వైద్యులు తప్పనిసరిగా ఉదయం 8 గంటలకే హాజరయ్యేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఒక ప్రకటనలో కోరింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 23 వసంతాల అనంతరం కలసిన పూర్వ విద్యార్థులు.
- విద్యాబుద్దులు నేర్పిన గురువులకు సత్కారం.



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 10, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం గట్టాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2002–03 విద్యాసంవత్సరంలో ఏడవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 23 వసంతాల అనంతరం (ఆదివారం) ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వారి, ఫ్యామిలి, పిల్లలతో ఆనందంగా గడిపి భోజనం చేసారు. పాఠశాలలో గడిపిన మధురశ్రృతులను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధా న్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్దులను నేర్పిన గురువులు జయ మేడంను, శనగ రామచందర్ రావు సార్ ను, శివకుమారి మేడంను ఆత్మీయంగా సన్మానించి, స త్కరించారు. ఆ త్మీయ




సమ్మేళనంలో ముందుగా పూర్వ విద్యార్థులు ఏడవ తరగతిలో వున్న బ్యాచ్ ఫోటోతో వున్న కేక్ ను కట్ చేయడం విశేషం. ఈ బ్యాచ్ విద్యార్థులు ఎక్కువ శాతం ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడం విశేషం. సాధారణంగా ఆత్మీయ సమ్మేళనాలు ఎక్కువుగా ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు నిర్వహించడం చూస్తుంటాం. కాని ప్రాధమిక స్థాయిలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంనిర్వహించడమనేది గొప్ప విషయం. గతంలో గట్టాయిగూడెం పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల గా కొనసాగింది. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేష్, ఉస్మాన్, మనోజ్, సాయి కుమార్, క్రుష్ణప్రసాద్, అనీల్, ఆనంద్, వంశీ, కార్తీక్, ప్రుద్వీ, మల్లిఖార్జున్, అరుణ, శిరీష, సౌజన్య, శ్రీలక్ష్మి, హసీన, శిరీష, సునీతలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలి

- రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్



**టేకులపల్లి, ఆగష్టు 10, ప్రజాజ్యోతి :** హర్ ఘర్ తిరంగా (ఇంటింటా మువ్వన్నెల జెండా) ఉత్సవాల్లో భాగంగాటేకులపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు తేజావత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మండలం స్థాయి కార్యశాల కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. మండలం స్థాయి కార్యశాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఆగస్టు నాటికి ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనీ ఈ బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తలు, భూత్ అధ్యక్షులు, సినియర్ నాయకులు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఆశావహులు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మోడి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ, మొన్న జరిగిన పహల్గవ్ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ మీద మన ఆర్మీ సాధించిన విజయాన్ని గుర్తుకు చేసుకొని ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా పిలిపునివ్వాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు వి.హతిరం నాయక్, పూన్య నాయక్, రవి రాథోడ్, జిల్లా కన్వినర్ బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు ద్రావ్ సింగ్, సత్యం, ఇస్లావత్ రాములు నాయక్, మండలం ప్రధాన కార్యదర్శి సురేష్‌నాయక్, నాగేందర్ నాయక్ మండలం నాయకులు ప్రసాద్, రాందాస్, అప్పారావ్, అన్వేష్, మూర్తి, రాజు నాయక్, మహిళా నాయకురాలు బోడ గంగాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**టేకులపల్లి, ఆగష్టు10, ప్రజాజ్యోతి:** మండలంలోని గోలియాతండా గ్రామ పంచాయతీ లో ఆదివారం మహిళలు బోనాలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో, డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు, బోనాలను సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు, బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ఎక్స్ సర్పంచ్ బోడ నిరోష, ఎక్స్ వార్డు మెంబర్స్ మూడ్ శాంతి, మాలోత్ అంకి, బోడా భాస్కర్ , నాయకులు మూడ్ దీప్లా, బోడ రావుజి, భూక్యా శ్రీను, బోడ హరిలాల్, భూక్యా సురేష్, ప్రసాద్ , వాంకుడోత్ కృష్ణ, వంశీ , బిల్య, సామ్యా, సుధాకర్ , కుమార్ చందర్ ,గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వండి

- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్

**పినపాక, ఆగష్టు 10(ప్రజాజ్యోతి):** వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఆదివారం రాత్రి పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో వ్యవసాయ కూలీలతో, ఆదివాసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లోకి గ్రామంలో కొత్త వ్యక్తులను ఆశ్రయం కల్పించవద్దన్నారు. యువత చదువుపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## నేడు ఆల్ పెన్షనర్ల కార్యాలయంలో కంటి వైద్య శిబిరం



**భద్రాచలం, ఆగస్టు 10,ప్రజాజ్యోతి :**భద్రాచలం పాత ఎస్‌బీసీ కార్యాలయం ఎదురుగా ఆల్ పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆల్ పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా హెల్త్కేర్డు తీసుకురావాలని, హెల్త్ కార్డు లేకున్నా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా మందులు, రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వీ ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 10,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు | 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవ మూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## రహదారికి అడ్డంగా కూలిన భారీ వృక్షం

- స్పందించిన కాంగ్రెస్ నాయకులు



**ములకలపల్లి, ఆగస్టు 10, ప్రజా జ్యోతి:** మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి భారీ వృక్షం జగన్నాధపురం నుంచి తోగ్గూడెం వెళ్లే రహదారికి అడ్డంగా కూలిపోయింది. దింతో ఆ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సున్నం నాగరాజు, సున్నం రాజు, శ్రీనులు గ్రామస్తులతో కలసి సంఘటన స్థలానికి చేరుకొని, తమ సొంత ఖర్చులతో రహదారిపై పడిన వృక్షాన్ని తొలగించారు. రహదారిపై పడిన వృక్షాన్ని తొలగించడం తో రహదారిపై రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో తీజ్ వేడుకలు

- తీజ్ ఉత్సవాలతో సందడిగా కనిపించిన గిరిజన తండాలు
- ఆకట్టుకుంటున్న సంప్రదాయ నృత్యాలు











**టేకులపల్లి,ఆగష్టు10, ప్రజాజ్యోతి :** మండలంలోని లంబాడాతండాల్లో తీజ్ వేడుకలు కనుల పండువగా ముగిశాయి. 9 రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలు లంబాడీల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి అని బంజారా బిడ్డలు తెలిపుతున్నారు. ఈ పండుగ సందర్భంగా బుట్టలలో విత్తనాలను నాటుతారు. చివరిరోజు మొలకెత్తిన గిన్నెలను మహిళలు గిరిజన లంబాడి వస్త్రధారణతో నృత్య లు చేస్తూ చెరువులో నిమజ్జనం చేస్తారు.తీజ్ వేడుకల సందర్భంలో లంబాడి స్త్రీలు జగదాంబను భక్తి శ్రద్ధలతో పూజి. పెళ్లికాని యువతులు మంచి భర్తను పొందడానికి దేవత ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. వివాహిత మహిళలు తమ భర్తల క్షేమం కోసం ప్రార్థిస్తాం అని వారు తెలిపారు. మట్టితో అలంకరించిన దేవాలయం లాంటి కట్టడం చుట్టూ చేరి ప్రదక్షిణలు చేస్తూ సంప్రదాయ నృత్యాలు చేస్తూ కేరింతలతో ఊరేగింపు చేస్తారు.ఆధునిక ప్రపంచంలోనూ గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పక్కాగా ఫాలో అవుతున్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న పండుగలతో అందరిని ఆకట్టుకుంటారు ఈ గిరిజనులు. బంజారాల పండుగలన్నీ ప్రకృతితో ముడిపడి, ప్రకృతినే ఆరాధించేవే ఎక్కువగా ఉంటాయి అని వారు తెలిపారు.ఒక్కో దేవత ఒక్కొక్క రకంగా తండాలను రక్షిస్తుందని బంజారాలు విశ్వసిస్తారు. అందుకే వారు జరుపుకునే ప్రతి పండగలో ఏదో ఒక దైవాన్ని తలుచుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని వారు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతీఏటా శ్రావణ మాసంలో బంజార యువతులు తమ సంస్కృతి పరిరక్షణలో భాగంగా తీజ్ పండుగను జరుపుకుటాం అని తెలిపారు.తీజ్ ఉత్సవాలు గోకులాష్టమి వరకు కొనసాగుతాయి.. యువతులు సంప్రదాయబద్ధంగా ఉపవాసాలతో ఉదయం, సాయంత్రం వేళల్లో గోధుమ బుట్టలో ఉన్న తీజ్‌లకు నీళ్లు పోస్తూ పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం సమయంలో పాటలు, నృత్యాలతో తండాల్లో మహిళాలు తెగ ఎంజాయ్ చేస్తాం అని వారు తెలిపారు. ఈ సందర్భంగా మొలకెత్తిన గోధుమల బుట్టలను ఒక్క చోటికి చేర్చి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు..యువతులు,మహిళలు చీమల పుట్టలో మట్టిని తీసుకొచ్చి నానబెట్టిన గోధుమలను అందులో పోసి తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.. తీజ్ తమను వదిలేసి వెళ్లిపోతుందనే దు:ఖంతో ఆడపిల్లలు ఏడుస్తుంటే పెద్దలు, సోదరులు వారిని ఊరడిస్తుంటారు.. తమ ఆచార వ్యవహారాలకు అనుగుణంగా పండుగను కలిసి నిర్వహించుకోవడమే కాకుండా.. ప్రభుత్వ పరంగా గుర్తింపు వచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరుతున్నారు బంజారాలు విజ్ఞప్తి.

## సింగరేణి కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ధ్వని

**కొత్తగూడెం, ప్రజా జ్యోతి:**సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ సంఘం డిమాండ్ చేసింది. శేషగిరి భవన్‌లో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ప్రెస్ మీట్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై పలువురు సంఘ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్ ప్రధానంగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. సిఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించిన పలు అంశాలపై యాజమాన్యం వెంటనే అధికారిక ప్రకటనలు విడుదల చేయాలని, మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్, ట్రేడ్స్‌మెన్ ఉద్యోగులకు సూటబుల్ సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈపి ఆపరేటర్లకు డి నుండి సి, సి నుండి బి గ్రేడ్ ఉద్యోగుల ప్రమోషన్లు వెకెన్సీలపై ఆధారపడి కాకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మారుపేర్ల సమస్యను త్వరగా పరిష్కరించి, ప్రస్తుతం అడ్వకేట్ జనరల్ వద్ద ఉన్న సమస్యను ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కిందపడకుండా చూసుకోవాలని కోరారు. మెడికల్ బోర్డు ఫలితాల్లో 55 మందిలో ఐదుగురిని మాత్రమే అన్‌ఫిట్ గా ప్రకటించడం సరైనదా అనుమానం వ్యక్తం చేసి, మిగతా 50 మందిపై మళ్లీ మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. ఇక, కార్మికులకు 200 గజాల స్థలాలు కేటాయించి గృహ నిర్మాణాలకు సహాయం చేయాలని, కోల్ ఇండియా విధించిన వడ్డీ రహిత రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో పొందిన లాభాలను స్పష్టంగా వెల్లడించి వాటిపై 35% భాగస్వామ్యాన్ని ప్రకటించాలని, అలాగే క్లరికల్ పోస్టుల ఖాళీలను తక్షణం నింపాలని పిలుపునిచ్చారు. 110 మంది కోర్టు కేసులు ఉన్నవారిని మినహాయించి మిగతా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కల్వర్టర్ ని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం






**చర్ల , ఆగష్టు 10:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో ఆదివారం సుబ్బంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని బీ ఎస్ రామయ్యనగర్ లో ద్విచక్ర వాహదారుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కల్వర్టును ఢీకొని ప్రమాదానికి గురయ్యాడు .వివరాల ప్రకారం ద్విచక్ర వాహనదారుడు నిజామాబాద్ కి చెందిన శ్రీరామ్ రవి చర్ల మండలంలో ని గొల్లగూడెం ఇసుక ర్యాంపులో కొంతకాలంగా పనిచేస్తూ ఉన్నాడు. ఆదివారం ఉదయం చర్ల మండలం నుంచి గొల్లగూడెం ఇసుక ర్యాంపుకు వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్నవాహనాన్నితప్పించబోయి కల్వర్టును ఢీకొని ప్రమాదానికి గురై తీవ్రముగా గాయపడ్డాడు . ప్రమాదానికి గురి అయిన శ్రీ రాం రవిని స్థానికులు హుటాహు టిన చర్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చర్ల మండల సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ ప్రధమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి పంపించటం జరిగింది. ఈ సంఘటన గురించి తెలుసుకున్న చర్ల మండల ఎస్సె కేశవ్ సుబ్బంపేటలో ప్రమాదానికి గురి అయిన స్థలానికి చేరుకొని ప్రమోదం జరిగిన తీరును పరిశీలించి ప్రమాదానికి గురి అయిన ద్విచక్ర వాహనాన్ని చర్ల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.